




తిర్యాణి మండలం చింతలమాదర జలపాతం

జిల్లాలోని అటవీప్రాంతాల్లో సహజసిద్ధంగా ఏర్పడిన జలపాతాలు ఆకట్టుకుంటున్నాయి. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నప్పటికీ అధికారుల ఆదరణ కరువవుతోంది. ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటే గిరిజనులకు ఉపాధి లభించడంతో పాటు జిల్లాకు పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. జిల్లాలో కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు అటవీప్రాంతాల్లో జలపాతాలు జాలువారుతూ జలకళను సంతరించు కోవడంతో సందర్శకుల తాకిడి పెరిగింది. - ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ మండలం సమితుల గుండం జలపాతం

జాలువారుతున్న అందాలు

- ప్రకృతి రమణీయతకు సజీవ సాక్షాలు జలపాతాలు
- ఆస్వాదించాలే గానీ.. అందాలెన్నెన్నో..
- అధికారుల ఆదరణ కరువు
- రవాణా, మౌలిక వసతుల లేమితో మరుగునపడుతున్న వైనం
- పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని ప్రజల వినతి



కెరమెరి మండలం కల్లెగాం జలపాతం


ప్రకృతి సోయగాల ఆసిఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏ మాత్రం ఆదరణ చూపినా తెలంగాణ కశ్మీర్‌గా ఘనతకెక్కిన తూర్పు ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం కావడంతోపాటు ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితాలను గడుపుతున్న అడవిబిడ్డలకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా అరకు లోయను మించి పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన వింతలు, విశేషాలు ఎన్నో ఈ ప్రాంతంలో దాగి వెలుగునకు నోచుకోకుండా ఉన్నాయి. అలాంటి ప్రదేశాలను అభివృద్ధి చేసి ప్రాచుర్యం కల్పిస్తే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించవచ్చు.

అందమైన జలపాతాలు..

చుట్టూ ఎత్తైన పచ్చని గుట్టలు... పక్షుల కిలకిలరావాలు.. గలగల పారే సెలయేటి సవ్వళ్లు.. గుట్టల మీది నుంచి కిందికి జాలువారుతున్న సెలయేర్లు.. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే విధంగా పర్యాటకుల మనసుకు హత్తుకుంటాయి. పర్యాటక ప్రేమికులకు కనబడకుండా అడవితల్లి ఒడిలో ఎన్నో జలపాతాలు జిల్లాలో విరివిగా ఉన్నాయి. ఈ దృశ్యాలు ఓ అద్భుతం. ఇలాంటి సుందరక్షేత్రాలకు ఆదరణ కొరవవడంతో బాహ్య ప్రపంచానికి ఈ అందాల జలపాతాల సోయగాలు పర్యాటక ప్రేమికులకు తెలియకుండా మరుగున పడిపోతున్నాయి. ప్రభుత్వం ప్రకృతి ఒడిలో దాగిఉన్న ఈ అందాల జలపాతాలను గుర్తించి పర్యాటకంగా అభివృద్ధి పరిచినట్లయితే పర్యాటక కేంద్రాలుగా విరాజిల్లనున్నాయి.

జిల్లాలో జాలువారుతున్న జలపాతాలు..

ఆసిఫాబాద్ మండలకేంద్రం నుంచి 30 కిలోమీటర్ల దూరంలో సమితుల గుండం జలపాతం ఉంది. లింగాపూర్ మండలంలోని పిట్టగూడ, లింగాపూర్ గ్రామాల మధ్య ఉన్న మిట్టే జలపాతం సందర్శకులను కనువిందు చేస్తున్నది. సిర్పూర్(యు) మండలంలోని ఎత్తైన గుట్టల నుంచి జాలువారే కుండాయి జలపాతం ప్రకృతి రమణీయతను చాటుకుంటుంది. తిర్యాణి మండలంలోని గుండాల, చింతలమాదర, ఉల్లిపిట్ట గ్రామాల సమీపంలో గుండాల, చింతలమాదర, ఉల్లిపిట్ట జలపాతాలు, వాంకిడి మండలంలోని సర్కెపల్లి గ్రామసమీపంలోని బుగ్గ జలపాతం ప్రకృతి రమణీయతను ఉట్టిపడేలా కనువిందు చేస్తున్నాయి. కెరమెరి మండలంలో బాబేఝరి, కల్లెగాం గ్రామాల సమీపంలో, పెంచికల్ పేట మండలంలోని కొండెంగ లొద్ది జలపాతాలు గుట్టలపై నుంచి జాలువారుతు పర్యాటకులను ఇట్టే ఆకర్షిసున్నాయి.



వాంకిడి మండలంలోని బుగ్గ జలపాతం



తిర్యాణి మండలం ఉల్లిపిట్ట జలపాతం

పర్యాటకంగా అభివృద్ధి చేయాలి..:పత్తి హరిప్రసాద్, ఆసిఫాబాద్



జిల్లాలో ప్రకృతి రమణీయతకు సజీవసాక్షాలుగా నిలుస్తున్న జలపాతాలను పర్యాటకంగా అభివృద్ధిచేయాలి. దట్టమైన అటవీప్రాంతాల్లో బాహ్యప్రపంచానికి తెలియకుండా ఎన్నో జలపాతాలు జిల్లాలో ఉన్నాయి. పర్యాటక ప్రేమికులు వీటిని ఆశ్వాదించేందుకు అనువైన సౌకర్యాలు లేకపోవడంతో మరుగున పడుతున్నాయి. పర్యాటకంగా అభివృద్ధి చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు పర్యాటక ప్రేమికులకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించినట్లవుతుంది.

ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్

కాగజ్‌నగర్, జూలై 31: ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ట్రస్మా కృషిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. బుధవారం రిటైర్డ్‌ఎంప్లాయీస్ యూనియన్ భవనంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దపల్లి కిషన్‌రావు మాట్లాడుతూ ట్రస్మా బలోపేతానికి అంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుదర్శన్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె జమీల్, జిల్లా అధ్యక్షుడు దేవభూషనం, సెక్రెటరీ తిరుపతిచారి, ట్రెజరర్ బి రాజేంద్ర ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలో ఎన్నికైన పెద్దపల్లి కిషన్‌రావు, సుదర్శన్‌గౌడ్, జమీల్‌ను ఘనంగా సన్మానించారు.

జాతీయస్థాయి సాధన సర్వే పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న డీఈవో అశోక్

ఆసిఫాబాద్ రూరల్, జూలై 31: నవంబర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి సాధనసర్వే పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. జాతీయ స్థాయి సాధన సర్వే పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం, పరీక్షవిధానం ఇతరఅంశాలపై ఉపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలో జిల్లాను ఉన్నతస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నోడల్‌అధికారి, పరీక్షల సహాయకమిషనర్ ఉదయబాబు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సుభాష్, ఖాజా నిజాముద్దీన్, విషయనిపుణులు శంకర్, చైతన్య కుమార్, ప్రశాంత్, రాజేంద్రప్రసాద్, వెంకటేష్, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలకు ఇన్‌స్పైర్ దోహదపడుతుంది..

విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు పెంచడానికి ఇన్‌స్పైర్ దోహదపడుతుందని డీఈవో అశోక్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో కేజీబీవీ, ఆదర్శపాఠశాలలు, ప్రైవేటుపాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 6నుంచి 10వతరగతి విద్యార్థులకు ఇన్‌స్పైర్ నామినేషన్ పూర్తిచేయాలన్నారు. దీనికిగాను ప్రతిపాఠశాలలో ఐడియాబాక్స్‌ను ఏర్పాటుచేయాలన్నారు. విద్యార్థులను తమచుట్టూ ఉన్న సమస్యలను గుర్తించేలా చేయాలన్నారు. ఆసమస్యల సాధనకు చేసే ప్రయత్నంలో భాగంగా ప్రాజెక్టు రూపొందించేలా చూడాలన్నారు. ఎన్నికైన ప్రాజెక్టుకి పది వేలరూపాయలు కేంద్రప్రభుత్వం అందిస్తుందన్నారు. సైన్స్‌టీచర్లు పాల్గొన్నారు.

'విద్యార్థి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి'

ఆసిఫాబాద్, జూలై 31: జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని కోశ్రం లక్ష్మి కళాశాల సిబ్బంది నిర్లక్ష్యంగానే రెండురోజుల క్రితం జ్వరంతో మృతిచెందిందని వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి తల్లిదండ్రులు వెళ్లి ఆసుపత్రిలో చూపిస్తాం ఇంటికి పంపాలని అని అడిగినా వారు పట్టించుకోలేదన్నారు. తీరా విద్యార్థి ఆరోగ్యం విషమించాక తల్లిదండ్రులకు అప్పగించారన్నారు. కార్యక్రమంలో నాయకులు టీకానంద్, కార్తీక్,మాలశ్రీ, దినకర్,రాజేందర్, శ్రావణి పాల్గొన్నారు.

బదిలీ ఇంజనీరింగ్ అధికారులకు సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 31: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఏఈలు రాంకిరణ్, స్టీఫెన్, ఖాద్రీ, ఏఈఈ మహేందర్ ఇతర జిల్లాలకు బదిలీకావడంతో వారిని బుధవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో మిగితా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేసిన సేవలను కొనియడారు. కార్యక్రమంలో ఈఈప్రభాకర్, డీఈఈలు కృష్ణ, రాంమోహన్,రాజన్న, సీనియర్‌అసిస్టెంట్ కరుణాకర్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్



కాగజ్‌నగర్:ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, జూలై 31: ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ సీహెచ్‌సీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ వర్షాలు కురిసిన సందర్భంగా ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం రోగులకు అందు తున్న వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్డీవో సురేష్, మెడికల్ సూపరింటెండెంట్ చెన్నకేశవ, తహసీల్దార్ కిరణ్‌కుమార్, జిల్లా ఉపవైద్యాధికారి సీతారాం, ఏపీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళాశక్తి పథకం ద్వారావచ్చే రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్‌లో మహిళా శక్తి పథకం ద్వారా నిర్వహిస్తున్న కోళ్లపెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మహిళా శక్తి పథకం కింద 200కుటుంబాలకు పెరటి కోళ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ కిరణ్ కుమార్, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, పీఎం సారయ్య, సహాయక ప్రాజెక్టు మేనేజర్లు శ్రీనివాస్, భూమక్క పాల్గొన్నారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించేందుకు చర్యలు..



యూనిసెఫ్ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్: మహిళా, శిశుసంక్షేమం కోసం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెనూప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్‌తోకలిసి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, పిల్లలకు పౌష్టికాహారం, అవసరమైన మందులనుఅందించడంపై యూనిసెఫ్ ప్రతినిధులు, పోషన్‌అభియాన్ సమన్వయ కర్తలు, ఆహారవిభాగం సమన్వయకర్తలతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీకేంద్రాల ద్వారా పిల్లల సంరక్షణకు అన్నిచర్యలు తీసుకుంటామని తెలిపారు. శామ్-మామ్ ప్రక్రియలో శారీరక, మానసిక ఎదుగు దల లోపంఉన్న పిల్లలనుగుర్తించి వారిని సాధా రణస్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. గిరిజనప్రాంతాలలో పీవీటీజీ కులానికి చెందిన పిల్లలపై ప్రత్యేకదృష్టి సారించి అంగన్‌వాడీ కేంద్రాలద్వారా అన్ని వసతుల కల్పనకు చర్యలు చేపడుతామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య కార్యకర్తలకు అవసరమైన శిక్షణ అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్ర మంలో యూనిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి తివారి, రేషదేశాయ్, నరసింహారావు, పోషన్‌అభియాన్ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు వరుసల్లో మొక్కలు నాటాలి..

జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా ప్రతి చోట రెండు వరుసల్లో మొక్కలు నాటాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాకేంద్రంలోని డీపీవో కార్యాలయంలో నిర్వహించి వన మహోత్సవంలో ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, జిల్లా అటవీశాఖాధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలక్ష్యమైన 53లక్షలు 40విభాగాలకు కేటాయించినట్లు తెలిపారు. ఆయా విభాగాల్లో ఉన్న స్థలాన్ని వినియోగించుకుని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కొత్త రోడ్లను గుర్తించి వాటి పక్కన మొక్కలు నాటాలన్నారు. ఇప్పటి వరకు 60శాతం మొక్కల లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. నాటిన ప్రతిమొక్క బతికేలా చూడాలన్నారు. ప్రతి రోజు ఒక్కోక్క విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న నేపథ్యంలో సాధ్యమైంత త్వరగా లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులకు ఘన సన్మానం

శ్రీరాంపూర్, జూలై 31 : దేశవ్యాప్తంగా బొగ్గు గనులకు ఇచ్చే అవార్డు శ్రీరాంపూర్‌లోని ఆర్కే5 గని అందుకోవడానికి కృషిచేసిన గని మేనేజర్ అబ్దుల్‌ఖాదిర్, రక్షణాధికారి శివయ్య, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ చందా ప్రవీణ్‌ను బీఎంఎస్ పిట్‌కార్యదర్శి గోనె రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి కట్ట ఈశ్వరాచారి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, "కోల్ అండర్ గ్రౌండ్ స్మాల్ కేటగిరి" కింద మైన్ సేఫ్టీ అవార్డు-2024ను ఆర్‌కె-5గనికి దక్కడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కేంద్రకార్యదర్శి రాగం రాజేందర్, జీడీ ప్రభాకర్, కోశాధికారి గూడ శ్రీకాంత్, ఆఫీస్‌ఇన్‌చార్జి దొంతుల రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, జూలై 31: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు అన్నారు. ఆర్కే న్యూటెక్ గనిపై బుధవారం బాయిబాట నిర్వహించారు. కార్మికుల నుంచి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి మేనేజర్ స్వామిరాజు దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలపరిష్కారంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు సీహెచ్ భీంరావు, కలవేన శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రెడ్డి, ల్యాగలశ్రీనివాస్, ఏరియా నాయకులు వెంగళ కుమారస్వామి, మహేందర్ రెడ్డి,సాగర్, మహేందర్, హన్మంత్ పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి: హెచ్‌ఎంఎస్

శ్రీరాంపూర్, జూలై 31: సింగరేణికి చెందిన బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రియాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోయపల్లి, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను గతంలో టెండర్ ద్వారా ప్రైవేటు కంపెనీలకు కేటాయించారన్నారు. వారు ప్రస్తుతం పనులు చేపట్టడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి ఎంఎండీఆర్ యాక్టు నుంచి తెలంగాణను మినహాయించి, ఇక్కడి బొగ్గు నిక్షేపాలను సింగరేణికి కేటాయించాలని ఐక్యకార్మికసంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట: జీఎం



ప్రజలతో మాట్లాడుతున్న ఆర్డీవో హరికృష్ణ, జీఎం మనోహర్

మందమర్రిటౌన్, జూలై 31: మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీ ప్రభావిత ప్రాంతాలఅభివృద్ధికి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. బుధవారం కేకేఓసీపీ ప్రభావిత ప్రాంతమైన దుబ్బగూడెం ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టనున్న ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ డెవలప్‌మెంట్, ఇతర సౌకర్యాలు, డబ్బుల చెల్లింపు, విద్యుత్‌సౌకర్యం, ప్లాట్ల కేటాయింపు, నీటిసౌకర్యం, రోడ్లుతదితర వాటి గురించి వివరించారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్, ఈఅండ్‌ఎం నాగరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, డీజీఎం శ్రీనివాస్, అధికారులు జయప్రకాష్, కృష్ణారెడ్డి,వెంకటరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'సింగరేణి ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలందించాలి'

బెల్లంపల్లి, జూలై 31: పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించి అన్నిరకాల వైద్య సేవలందించాలని బెల్లంపల్లి ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు సిద్ధంశెట్టి రాజమౌళి, రత్నం ఐలయ్య, ఎండీ ఓజియార్, ఎండీ చాంద్‌పాషా, మణిరాంసింగ్ పేర్కొన్నారు. బుధవారం శాంతిఖని గని వద్ద గేట్‌మీటింగ్‌లో వారు మాట్లాడుతూ సింగరేణి ఆసుపత్రిని యాజమాన్యం మూసివేసే కుట్ర చేస్తోందన్నారు. ఆసుపత్రిలో మూసివేసిన ఫార్మసీని వెంటనే తెరవాలని, సరిపడేంత వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రాజన్న, శంకర్, పోచమల్లు పాల్గొన్నారు.

'సులభ్ కాంప్లెక్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి': ఐఎఫ్‌టీయూ

మందమర్రిటౌన్, జూలై 31: సింగరేణి సులభ్‌కాంప్లెక్స్‌ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరుతూ బుధవారం పీఎం శ్యాంసుందర్‌కు ఐఎఫ్‌టీయూ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రఅధ్యక్షుడు బ్రహ్మానందం, రీజియన్ అధ్యక్షుడు జాఫర్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 200మంది కార్మికులు సులభ్‌ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్‌ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒక్కోకార్మికుడికి రూ.25 వేలు ఆర్గనైజేషన్ ఏజెన్సీకిచెల్లిస్తున్నారని తెలిపారు. ప్రతిసులభ్ కాంప్లెక్స్ వద్ద 30రోజులు కార్మికులు పనిచేస్తున్నారని, ఈకార్మికులకు ఎలాంటిభద్రత లేకుండా పోయిందన్నారు. కార్మికులకు కల్పించినట్లుగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుద్వారా సులభ్‌కార్మికులకు ఎక్స్‌గ్రేషియా సౌకర్యంకల్పించాలని, ఈపీఎఫ్‌కల్పించాలన్నారు. అలాగే8.33శాతం బోనస్‌చెల్లించాలన్నారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

'వేలం పాటలపై నోరు మెదపని ప్రభుత్వం'

మందమర్రిటౌన్, జూలై 31: కేంద్రం ప్రవేశపెట్టిన బొగ్గుబావుల వేలం పాటల విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం సరికాదని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ధ్వజమెత్తారు. బుధవారం ఏరియాలోని కేకే5గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమలను లేకుండా చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుంటే 51శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు. కార్మికుల సంక్షేమానికి తమయూనియన్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి భీమనాథుని సుదర్శన్, గని ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, విక్రమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'యాజమాన్యం గుర్తింపు సంఘంగా గుర్తించడం లేదు'

కాసిపేట, జూలై 31: సింగరేణిలో ఏడు నెలలు పూర్తిచేసినప్పటికీ యాజమాన్యం ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గుర్తించడం లేదని ఆ యూనియన్ గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం కాసిపేట 2వగనిలో నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమన్యాం ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వకుండా అవమానిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి యాజమాన్యం గుర్తింపు పత్రం అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన 27వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. లాభాల వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సహాయకార్యదర్శి తిరుపతి, పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





ఎల్‌వోసీ అందజేత

దండేపల్లి, జూలై 31: దండేపల్లి మండలం కోర్విచెల్మ గ్రామానికి చెందిన సీరుసు రాయలింగు హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం రూ. 2లక్షల25 ఎల్‌వోసీ (లైన్ ఆఫ్ క్రెడిట్) ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మంజూరు చేసి బుధవారం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసగృహంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వైద్య ఖర్చుల రాయలింగు కుటుంబ సభ్యులకు అందజేశారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

దండేపల్లి, జూలై 31: పౌర హక్కులకు ఎవరు భంగం కలిగించొద్దని లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ జిల్లా సభ్యుడు అంజన్న అన్నారు. ధర్మారావుపేటలో బుధవారం పౌరహక్కులపై అవగాహన కల్పించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బెల్లంపల్లి, జూలై 31: మాదిగ సంఘాల మహా కూటమి ధర్మ దీక్ష పోస్టర్లను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, టీపీసీసీ కార్యదర్శి చిలుముల శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజలింగు, విజయ, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్‌వర్ధన్ రాజు, భాస్కర్ మాదిగ, రేగుంట రాజలింగు, లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


















'అక్రమ అరెస్టులు సరికాదు'

దండేపల్లి, జూలై 31: కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న తమను అక్రమ అరెస్టు చేయడం సరికాదని బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అక్కల దివ్య అన్నారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నిరసిస్తూ బుధవారం మహిళామోర్చా రాష్ట్రశాఖ అధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లకుండా అక్కల దివ్యను చింతపల్లిలో ఆమెఇంటివద్ద దండేపల్లి పోలీసులు తెల్లవారుజామున అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బెల్లంపల్లి, జూలై 31: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌లో టాయిలెట్ల నిర్మాణానికి, వర్షం నీరు నిలువకుండా షెడ్డు వేయడానికి సభ్యులు ఆమోదించారు. తాగునీటి సరఫరా కోసం స్కీం అసిస్టెంట్ అభివృద్ధి పథకం కింద రూ. 15.14 లక్షలు ఆమోదిం చారు. , పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్,స్ప్రే చేయించాలని సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో కమిషనర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శి కృషితోనే రాష్ట్ర పురస్కారం

నెన్నెల, జూలై 31: గ్రామ కార్యదర్శి రంజిత్‌కుమార్ కృషి తోనే గొళ్లపల్లికి రాష్ట్ర ఉత్తమ పంచాయతి పురస్కారం దక్కిందని మాజీ సర్పంచ్ ఇందూరి శశికళ అన్నారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బదిలీపై వెళుతున్న రంజిత్‌కు బుధవారం గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ ఇందూరి రమేశ్, మాజీ వార్డు సభ్యులు నారాయణ, గంగమల్లు, ఉమాదేవి, శ్రీనివాస్, ప్రమోద్, రాజం, రాజేష్, అంకులు, రాజన్న, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

- పాఠశాలల్లో ప్రహరీ క్లబ్స్ ప్రారంభించాం
- కలెక్టర్ కుమార్ దీపక్



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 31: విద్యార్థుల భవిష్యత్తు కోసం మాదక ద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ భాస్కర్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సీఐ, ఎస్‌లతో బుధవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా పాఠశాలల స్థాయిలో ప్రహరీ క్లబ్స్‌ను ప్రారంభించామని చెప్పారు. ఈ క్లబ్స్‌లో అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యక్షులుగా ఉపాధ్యాయులు, సభ్యులుగా తరగతికి ఇద్దరు విద్యార్థులు, ప్రతినిధులుగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు. మాదక ద్రవ్యాల గంజాయి వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం తతదితర పద్ధతుల ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని నిర్వహించాలన్నారు. జాతీయ ఆరోగ్యపథకం కింద ప్రత్యేక నంబర్ 14416ను ఏర్పాటు చేశామని చెప్పారు. సందేహాల కోసం సంప్రదించవచ్చన్నారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదక ద్రవ్యాల సబంధిత 22 కేసుల్లో 18 నుంచి 23 సంవత్సరాల వయస్సు గల 300 మంది ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ రవాణా, ఉత్పత్తిని అరికట్టడం కోసం టాస్కఫోర్స్ బృందాల ద్వాచా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. మత్తు పదార్థాల నిల్వలు ఉన్నట్లు తెలిస్తే డయల్ 100కు లేదా 14416, 8712671111, 8712656597కు సమాచారం అందించాలని సూచించారు.

● రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

హాజీపూర్: ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకంలో భాగంగా రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలుగకుండా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును బుధవారం ఆకస్మికంగా సందర్శించి రుణమాఫీ నగదు చెల్లింపు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రెండో విడతలో లక్షా యాభై వేల రుణం గల రైతులకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో 14,104 మంది రైతులకు 138కోట్ల46లక్షల56వేల254 రూపాయలు అందించేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరణి దరఖాస్తుల పరిశీలన తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావుదేశ్‌పాండే, బ్యాంకు అధికారులు ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

కన్నెపల్లి, జూలై 31: రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా బుధవారం కన్నెపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరిగం జలపతి, నల్లుల శ్రీను, కోల శ్రీను, పెద్దశ్రీను, రాయలింగు, తిరుపతి, శేఖర్, రవి, వెంకటేష్, అశోక్, సాయి, సురేష్, సంతోష్, మల్లేష్, దుర్గా ప్రసాద్, భీమయ్య, మధుకర్, శ్రావణ్, కిరణ్, అజయ్, వెంకటేష్, భీమయ్య, రమేశ్, జగన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

కాసిపేట, జూలై 31: బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని దేవాపూర్ ఓరియంట్ ప్రేరణ మహిళ మండలి అధ్యక్షురాలు ప్రీతిజోషి అన్నారు. బుధవారం దేవాపూర్‌లోని బాలికల గిరిజన ఆశ్రమపాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వేమనపల్లి, జూలై 31: వేమనపల్లి మండలంలో గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి పర్యటించనున్నట్లు మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలిస్తారని తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

కెరమెరి, జూలై 31: మండలకేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సాధన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ శిక్షణలో చెప్పిన విషయాలను పాఠశాలల్లో విద్యార్థులకు చెప్పాలన్నారు. విద్యార్థులను ఎన్‌ఏఎస్ కోసం సిద్ధం చేయాలన్నారు.

కరీంనగర్ సభకు తరలివెళ్లిన బీసీ నాయకులు

ఆసిఫాబాద్, జూలై 31: కరీంనగర్ పట్టణంలో బుధవారం జరిగిన సమగ్ర కులగణన సాధన యాత్ర ముగింపు సభకు జిల్లా బీసీ సంఘం నాయకులు డాక్టర్ రూప్‌నార్ రమేష్, మారుతి, లఘుకుమార్, శంకర్, జక్కయ్య, బాలేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

మూలమలుపుల వద్ద స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

లింగాపూర్, జూలై 31; మండలకేంద్రంలో ప్రధానరోడ్డుపై మూలమలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేయాలని మండలవాసులు కోరుతున్నారు. మండలకేంద్రంలో మూడుమూలమలుపుల వద్ద వాహనదారులు అతివేగంతో వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నా యి. ప్రమాదాల నివారణకు వెంటనేరోడ్డుపై స్పీబ్రేకర్లు ఏర్పాటు చేయాలని మండలవాసులు కోరారు.

ఈ రోడ్లపై ప్రయాణం ఎలా?



పెంచికలపేటలో బురదమయంగా మారిన రోడ్డు

పెంచికలపేట, జూలై 31: వర్షాలకు పలుగ్రామాల్లో అంతర్గతరోడ్లతో పాటు ప్రధానరహదారులు సైతం దెబ్బ తిన్నాయి. ఆగర్‌గూడ, కనర్‌గాం, నందిగాం, మురళిగూడ, జిల్లెడ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలన్నా గ్రామాలు దాటి బయటకు వెళ్లాలన్న బురదనీరు, రాళ్లుతేలినగుంతల రోడ్డునుదాటి గమ్యంచేరడమంటే పద్మవ్యూహాన్ని చేధించడమే అవుతోంది. వర్షంపడితే వాహనదారుల కష్టాలు వర్ణనాతీతం. ఆదమరిస్తే ప్రమాదంజరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించిరోడ్డుకు మరమ్మతులుచేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బెజ్జూరు: మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో కార్యాలయ పనుల కోసం వెళ్లే ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని వారు కోరుతున్నారు.



బెజ్జూరు: బురదమయంగా మారిన ఐకేపీ కార్యాలయానికి వెళ్లే రోడ్డు

దరఖాస్తుల ఆహ్వానం

కాగజ్‌నగర్ టౌన్, జూలై 31: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ స్టడీసెంటర్ కేంద్రంలో 2024-25విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 2016-17నుంచి 2023-24వరకు అడ్మిషన్ తీసుకొని ట్యూషన్ ఫీజుకట్టని విద్యార్థులు కూడా ఆన్‌లైన్‌లో చెల్లించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగితావివరాలకు 9866398678,9494314314నంబర్లను సంప్రదించాలన్నారు.

జిల్లాలో 30పోలీసు యాక్టు అమలు

ఆసిఫాబాద్, జూలై 31: శాంతిభద్రతల దృష్ట్యా జిల్లావ్యాప్తంగా ప్రశాంతా వాతావరణ పరిస్థితులను మరింతసవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు1నుంచి 31వరకు జిల్లాఅంతటా 30పోలీసుయాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ 30పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముందస్తుఅనుమతులు లేకుండాఎలాంటి ప్రజాసమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు నిర్వహించరాదన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి నిషేదమని తెలిపారు.

'ఉత్తమ సేవలు అందించిన ప్రతీ ఉద్యోగికి గుర్తింపు లభిస్తుంది'

వాంకిడి, జూలై 31: ఉత్తమ సేవలు అందించిన ప్రతిఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని జిల్లా ఆరోగ్యవైద్య శాఖాధికారి తుకారాం భట్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తూ పదవీవిరమణ పొందిన చంద్రమ్మ వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న ఉద్యోగస్తురాలైన చంద్రమ్మ వైద్యశాలలోచేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్, యునాని డాక్టర్ రియాజ్, సిబ్బంది, మాజీజడ్పీటీసీ అజయ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 31: పట్టణంలోని రవిచంద్రకాలనీలో బుధవారం షార్ట్ సర్క్యూట్‌తో కాలనీకిచెందిన కొండం చిన్నక్క ఇల్లు దగ్ధమైంది. మధ్యాహ్నం చిన్నక్క ఇంట్లోనుంచి పొగలు రావడం గమనించి కాలనీలో ఉంటున్న వారు కుటుంబసభ్యులకు, అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే ఇంట్లోని బీరువా, టీవీ, ఫ్రిజ్, బట్టలతోపాటు రూ.1.50లక్షల నగదు, తులంన్నర బంగారం అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపకసిబ్బంది చేరుకొని మంటలనుఆర్పివేశారు.

చేతి పంపును బాగు చేసిన అధికారులు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

దహెగాం, జూలై 31: 'తాగునీటికి తిప్పలు' అన్న శీర్షికన మంగళవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందిం చారు. బుధవారం మండలకేంద్రంలోని కోయవాడలో చేతిపంపునకు మరమ్మతులు చేశారు. చేతి పంపు బాగు చేయడంతో కోయవాడ కాలనీప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'బీసీ కులగణన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి'

ఆసిఫాబాద్ రూరల్, జూలై 31: బీసీ కుల గణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజనసంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడా బీసీలకు సరైన న్యాయం చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలపై సవతితల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. జనాభా దామాషా ప్రకారం 60శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఖచ్చితంగా రిజర్వేషన్ అమలు చేసిన తరువాతే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, సమ్మన్న, శ్రీకాంత్, నారాయణశెట్టి, ఓంసాయి, ప్రణీత్, వెంకటేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తం..

చింతలమానేపల్లి: పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్‌మునావర్‌షరీఫ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.

కాగజ్‌నగర్ టౌన్: ప్రతిఒక్కరు మానవ హక్కులపై అవగాహన కలిగిఉండాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం అన్నారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకుతెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు.

చింతలమానేపల్లి: మండలంలోని రవీంద్రనగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రుణమాఫీపై రైతులకు ఉన్న సందేహాలను బుధవారం ఏవో రామకృష్ణ నివృత్తి చేశారు.సందేహాలుంటే9985328868లో సంప్రదించాలన్నారు.

-కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అర్జవెల్లి గ్రామానికి చెందిన అప్పల పెంటయ్య ఇంటి గోడ కూలింది. ప్రభుత్వం పరిహారం అందించాలని పెంటయ్య తహ సీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశాడు.

సిర్పూర్(టి): కొత్తగా పట్టాపాసు పుస్తకం వచ్చిన రైతులు రైతుబీమాకోసం ఈనెల5లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో కవిత అన్నారు. బుధవారం నూతనంగా వచ్చిన పట్టాపాసు పుస్తకం పొందిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

-గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీకార్యదర్శులు, ఉపాదిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

బెజ్జూరు: మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన గుర్లు చిన్నన్న గతనెల28న మృతి చెందడంతో బుధవారం మాజీఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, తెలంగాణ జావీద్ బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు.

కౌటాల: ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో డిగ్రీకళాశాల విద్యార్థిని వైద్యం అందకమరణించడం బాధాకమని ఆదివాసీ మన్నెవార్(కొలావార్) సేవాసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సదాశివ్ అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రెబ్బెన: యువత ఉన్నతలక్ష్యాలతో ముందుకు సాగాలని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గంగాపూర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత పెడదారి పట్టకుండా చదువులపై దృష్టి సారించాలన్నారు.

జైనూర్: మండలకేంద్రంలో రోడ్డుపై రాత్రిపగలు తిరుగుతున్న పశువులను పట్టుకుని విశ్వహిందూపరిషత్, ఆదివాసీసంఘాల జేఏసీ రాష్ట్రఅధ్యక్షుడు కనకయాదవ్ రావ్ తదితరులు నార్నూరు గోశాలకు తరలించారు.

-ఐసీడీఎస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ బుధవారం పదవీవిరమణ పొందిన సలీం పాషా గిరిజన ప్రాంతంలో విశిష్ట సేవలందించారని సీడీపీవో ఇందిర అన్నారు.

హమాలీ కార్మికుల అరెస్టు అప్రజాస్వామికం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 31: సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న సివిల్ సప్లయి కార్మికులను జిల్లాలోని లక్సెట్టిపేట, బెల్లంపల్లి, తాండూర్‌లలో ఎక్కడికక్కడ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. మంచిర్యాలలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభు త్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమి తేడా లేదని చెప్పారు. సమస్యలను పరిష్క రించాలని కోరుతున్న వారిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. సివిల్ సప్లయి కార్మికుల వేతనాలు పెంచాలని గత ఏడు నెలలుగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఖలీందర్‌ఆలీఖాన్, పౌలు, సంపత్, పోచన్న, రాయమల్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

కోటపల్లి: అంగన్‌వాడీ టీచర్‌లకు రూ. 18 వేలు వేతనం పెంచాలని, టీచర్ల, ఆయాల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. కోటపల్లి మండలంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఏఐటీయూసీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రి సీతక్క ప్రకటించిన విధంగా కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఖాలీందర్‌ఆలీఖాన్, పౌలు, సమ్మయ్య, ఇందిర, ప్రశాంతి, రాజేశ్వరి, శ్రీలత, విజయలక్ష్మీ, సత్యవతి, సునంద, విమల,పద్మ తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కలిసి పనిచేయాలి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు

ఏసీసీ, జూలై 31: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి ఉదారి చంద్రమోహన్‌గౌడ్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల మంది ఉపాధ్యాయులకు బడ్జెట్ పాఠశాలల ద్వారా ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్నామ న్నారు. నూతనంగా ఎన్నికైన వారు జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు, సలహాదారుడు శేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, వామన్‌రావు, డానియల్ రాజు, మాజీ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్దన్‌రావు, కేశవరెడ్డి, ఆదినాధ్, పద్మ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేరిట రాజకీయాలు చేస్తే సహించం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామాంజనేయ

కన్నెపల్లి, జూలై 31: బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కాంగ్రెస్ పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్నారని, ఇలా చేస్తే సహించబోమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామాంజనేయ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు చోటా, మోటా నాయకులు, కార్యకర్తలు గ్రూపులుగా ఏర్పడి కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. వీరిని ఎవరిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదన్నారు. బీఆర్ఎస్ అధికారం పోగానే దిక్కులేక వాళ్లకు వాళ్లే యూత్ కాంగ్రెస్ కన్నెపల్లి మండలం అని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ మండల కమిటీ అనుమతి లేకుండా దొంగ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ఆదేశాల మేరకు తాము నడుచుకుం టామన్నారు. ఎమ్మెల్యే నియోజ కవర్గ, మండల యూత్ అధ్యక్షుడిగా ఎవరిని ప్రకటిస్తారో వారికే తమ మద్దతు ఉం టుందని తెలిపారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, శ్రీహరి, పంతులు రాకేష్ శర్మ, వెంకటేష్, మల్లే ష్, సురేష్, అంకూస్, అజ్జు, సంతోష్, దాగయ్యప్రశాంత్, వెంకాగౌడ్, సంతోష్ మల్లేష్, జలపతి, అంకులు, హరీష్, రాజు, పెద్దన్న, రాజేష్, లక్ష్మణ్ , రాజు పాల్గొన్నారు.




జిల్లా కేంద్రంలో ప్రవహిస్తున్న రాళ్లవాగు (ఫైల్)


నీట మునిగిన మాతా శిశు ఆసుపత్రి భవనం(ఫైల్)

కరకట్టల నిర్మాణాలకు ఆమోదం

- బడ్జెట్‌లో రూ. 250 కోట్లు కేటాయింపు
- యేటా రాళ్లవాగు బ్యాక్ వాటర్‌తో ముంపు గండం
- జిల్లా కేంద్రంలో మునుగుతున్న కాలనీలు
- ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు

మంచిర్యాల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరద ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించాలనే ప్రతిపా దనకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. కరకట్టల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టింది. దీంతో ఇన్నాళ్లుగా ముంపు బాధలు పడుతున్న జిల్లా కేంద్రంలోని పలు కాలనీల ప్రజలకు ఆ బాధలు తప్పినట్లయింది. వర్షాకాలంలో రాళ్లవాగు ఉప్పొంగి ఏడెనిమిది కాలనీ లు నీట మునుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న నీటిపారుదల శాఖ అధికారులు వాగుకు ఇరువైపులా కరకట్టల నిర్మా ణానికి అంచనా వ్యయంతో కూడిన ప్రతి పాదనలను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అందజేశారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు, భూ సేకరణ అవసరమవడంతో తలకు మించి న భారంగా భావించిన గత ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను పక్కనబెట్టింది.

రెండేళ్లుగా..

వరుసగా రెండేళ్లుగా జూలైలో కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలో జనజీవనం అతలాకుతలం అయింది. అంతకు ముందు ఏడాది జూలై 13న కుండపోతగా వర్షం కురవడంతో జిల్లా కేంద్రంలోని వాగులు పొంగి పొర్లి గోదావరి ఉప్పొంగింది. ఈ కారణంగా వాగుల్లో నీరు ఎదురెక్కి నివాస గృహాల్లోకి చేరింది. అర్ధరాత్రి ఒక్కసారిగా వరదలు రావడంతో ప్రజలు తేరుకొనేలోపే కాలనీలు నీట మునిగాయి. భారీ వరదల కారణంగా ఏడెనిమిది కాలనీలు 48 గంటల పాటు నీటిలోనే మగ్గాయి. తిరిగి గత సంవత్సరం జూలైలో కురిసిన వర్షాలకు మళ్లీ ఆ యా కాలనీలు నీట మునిగాయి. దీంతో ముందస్తుగా ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. గత అనుభవాల ను దృష్టిలో ఉంచుకున్న అధికార యంత్రాంగం పునరావాస కాలనీలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

గోదావరి వరదకు..

గత రెండేళ్లుగా భారీ వర్షాల కారణంగా గోదావరి ప్రమాదకర స్థాయి లో ప్రవహిస్తోంది. గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాం తాలు నీట మునిగాయి. నదిలో చేరే అవకాశం లేక రాళ్ల వాగు, తోళ్లవా గుల్లో వరదనీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి, పోటు కమ్మాయి. జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా పాత మంచిర్యాల, రెడ్డి కాలనీ, ఎల్ఐసీ కాలనీ, రాంనగర్, ఎన్టీఆర్ నగర్, బైపాస్ రోడ్డు, ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో పెద్ద మొత్తంలో ఇళ్ల మొదటి అంతస్థు వరకు నీట మునిగా యి. అలాగే తోళ్లవాగు నీరు కూడా నివాస గృహాల దరిదాపుల్లోకి చేరింది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు గత సంవత్సరం ఆగస్టు 22, 23 తేదీలలో సర్వే జరిపి నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో పుట్టిన రాళ్లవాగు అటవీ ప్రాంతం గుండా ప్రవహించి జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. స్థానిక ఆర్‌ఆర్ నగర్, కార్మెల్ హైస్కూల్, గౌతమీనగర్, రెడ్డి కాలనీ, పాత మంచిర్యాల, రాంనగర్, ఎన్టీఆర్ కాలనీల మీదుగా ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. గత జూలైలో కురిసిన వర్షాల కారణంగా రాళ్లవాగులో 139.20 మీటర్ల ఎత్తున నీరు ప్రవహించినట్లు అధికారులు గుర్తించారు. పాత మంచిర్యాల వంతెన వద్ద 48006.35 క్యూసెక్కుల నీరు వాగు గుండా ప్రవహించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే తోళ్లవాగుకు పై ఉన్న చింతల చెరువు నుంచి వరద తాకిడి పెరగడంతో నివాస గృహాల్లోకి నీరు చేరింది.


వరదలకు రాంనగర్‌లో నీట మునిగిన ఇళ్లు (ఫైల్)

140 మీటర్ల ఎత్తుతో..

మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగుకు కరకట్టల నిర్మాణం చేపట్టడం ద్వారా వరదను నివారించడానికి పట్టణంలోని కార్మెల్ స్కూల్ బ్రిడ్జి నుం చి 5.7 కిలో మీటర్ల పొడవున 140 మీటర్ల ఎత్తుతో ఇరువైపులా కర కట్టలు నిర్మించాలని, అలాగే గోదావరి నది ఎడమవైపు ఒడ్డున రాళ్లవాగు కలిచే చోట 2 కిలోమీటర్ల పొడవున కూడా కరకట్ట నిర్మాణం చేపట్టవలసి ఉండగా, ఆ మేరకు నివేదిక తయారు చేశారు. ఇందు కోసం ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం సుమారు రూ. 234 కోట్ల 86 లక్షల 33 వేలు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో కరకట్టల నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు సుమారు రూ. 200 కోట్ల 86 లక్షలు వెచ్చిం చాల్సి రాగా, కరకట్టల నిర్మాణానికి రూ. 20 కోట్ల 21 లక్షల 31వేలు, సీఓటీ ఎక్స్‌వేషన్, పూడిక ఖర్చు రూ. 2 కోట్ల 48 లక్షల 43 వేలు, కరకట్ట రివిట్‌మెంట్‌కు రూ. 5 కోట్ల 25 లక్షల 51 వేలు, జీఎస్టీ, సీన రేజ్ చార్జీలు, డీఎంఎఫ్టీ, ఎస్ఎంఎఫ్, తదితరాలకు రూ. 6 కోట్ల 91 లక్షల 44 వేలు ఖర్చ వుతుం దని అంచనా వేశారు. వాగు మధ్య నుంచి ఇరువైపులా 65 ఫీట్ల వెడల్పుతో కర కట్టలు నిర్మించాల్సి ఉన్నం దున మొత్తం దాదాపు 43.28 గుంటల పట్టా భూములను సేకరిం చాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా తోళ్ల వాగులో రూ. 25 లక్షల అంచనా వ్యయం తో పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా కర కట్టలు నిర్మించాల్సిన అవసరం లేకుండానే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని అధికారులు ప్రతి పాదిం చారు. అయితే పెద్ద మొత్తంలో ఖర్చవుతుందనే ఉద్దేశ్యంతో కరకట్టల నిర్మాణాన్ని అప్పటి ప్రభుత్వం రద్దు చేసింది.

అసెంబ్లీలో సమస్య ప్రస్తావన..

రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా మంచిర్యాల పట్టణం నీట మునుగుతుండడంతో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు కరకట్టల నిర్మాణం చేపట్టవల సిందిగా అసెంబ్లీ సాక్షిగా విజ్ఞప్తి చేశారు. దీన్ని పరిశీలనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధిత అధికారుల నుంచి నివేదికను తెప్పిం చుకుంది. మొత్తంగా రూ. 250 కోట్లు అంచనా వ్యయం ఉండడంతో ఆ మేరకు నిధులు విడుదల చేయాలనే నిర్ణయానికి ప్రభు త్వం వచ్చింది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అవసరమైన బడ్జెట్ రూ. 250 కోట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్ర మార్క ప్రవేశపెట్టారు. దీంతో కరకట్టల నిర్మాణా నికి మార్గం సుగమం కాగా, ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీసీపీ భాస్కర్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 31: విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించా లని డీసీపీ భాస్కర్ సూచించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముద్రించిన మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి పోస్టర్లను బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు , మత్తు పదా ర్థాలు గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నాయకులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండ పోస్టర్లను ముద్రించడం ఆనందంగా ఉందని అభినందించారు. కార్యక్ర మంలో మిట్టపల్లి తిరుపతి, అజయ్,చారి, చరణ్‌రాజ్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల అర్బన్: మిస్సింగ్ కేసులు, అసహజ మరణాలను త్వరితగతిన పరిష్కరిం చాలని, డయల్ 100 కాల్స్ పట్ల సత్వరమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాల యంలో బుధవారం పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎవరైనా తప్పిపోయినట్లు ఫిర్యాదు అందినట్లయితే అలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలన్నారు. తప్పిపోయిన వ్యక్తికి సంబం దించిన వివరాలతో కూడిన ఫొటో అన్ని పోలీస్ స్టేషన్లకు పంపించి సంబం ధిత వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేస్తున్నపుడు మరణానికి గల కారణాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరిష్కరించాలని సూచించారు.

చెత్తాచెదారం తొలగించాలి

జైపూర్, జూలై 31: మండలంలోని గ్రామాల్లో సిబ్బంది చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మొబైల్ యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా బుధవారం మిట్టపల్లి గ్రామపంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ప్లాస్టిక్ , చెత్తా లేకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించాల న్నారు. సేకరించిన డ్రై వేస్ట్‌ను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించాలన్నారు. నర్సరీలో ప్రతి బ్యాగు తడిచేలా ఉదయం, సాయంత్రం నీరు పోయాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించాలని సూచించారు. కంపోస్టు ఎరువు తయారీ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, కంపోస్టు ఎరువును విక్రయించి వచ్చిన డబ్బులను పంచాయతీ ఖాతాకు జమ చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఆయన వెంట ఎంపీవో శ్రీపతి బాపురావు, కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం


సభ్యత్వం చేపడుతున్న నాయకులు

దండేపల్లి, జూలై 31: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జనార్దన్, అప్పాల మనోహర్ అన్నారు. మండలంలోని రెబ్బనపల్లి, వెల్గనూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ(సీపీఎస్) పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పీఆర్సీ కూడా వెంటనే ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు రావనవేని రవి, మల్యాల మల్లేష్, నాయకులు కర్ని నరేందర్, వెంకటమల్లు, రాజమౌళి, షరీఫొద్దీన్, వినోద్ పాల్గొన్నారు.

ఐదుగురి బైండోవర్

జన్నారం, జూలై 31: చట్ట వ్యతిరేకంగా సారా కాస్తున్న ఐదుగురిని బుధ వారం బైండోవర్ చేసిన ట్లు ఎక్సైజ్ సీఐ నర్సింహులు , ఇన్‌చార్జి ఎస్‌ఐ శంకర్ తెలిపారు. వట్టెం కిష్టయ్య, బానవత్ తుకారాం,బండారు లక్ష్మీనారా య ణ, గొల్లె అమృత, దేనేని హన్మంతులను తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి ఎదు ట బైండోవర్ చేశామని తెలిపారు.

బెల్లం పట్టివేత

జైపూర్, జూలై 31: అనుమతులు లేకుండా వాహనంలో తరలి స్తున్న 30 కార్టన్ల బెల్లంను, 10 కిలోల పటికను బుధవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్‌ఐ శ్రీధర్ అన్నారు. మంచిర్యాల నుంచి కోటపల్లి మండలం ఆల్గామ గ్రామానికి ఏపీ02ఏఎఫ్7908 అనే తవేరా వాహనం వెళ్తుండగా రసూల్‌పల్లె వద్ద వాహనాలుతనిఖీల్లో పట్టుబడిందని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా బెల్లం, పట్టిక ఉందన్నారు. దీనికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ ఆత్రం వెంకటేష్, బెల్లం యాజమాని కుమ్మరి దినేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బెల్లం, పట్టికను ఎక్సైజ్ ఎస్‌ఐ శంకర్‌కు అప్పగించా మన్నారు. వీటి విలువ రూ. 30 వేలు ఉంటుందని తెలిపారు.

బదిలీపై వెళ్తున్న అధ్యాపకులకు సన్మానం

మంచిర్యాల అర్బన్, జూలై 31: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసిన 11 మంది అధ్యాపక బృందం బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం కళాశా లలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి చక్రపాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ కేసులో బాధితుడికి పరిహారం

ఏసీసీ, జూలై 31 : అతి వేగంగా , అజాగ్రత్తగా ద్విచక్రవాహనాన్ని నడిపి యాక్సిడెంట్‌కు కారకుడైన వ్యక్తికి రూ. వెయ్యి జరిమానా, బాధితుడికి రూ. 7 వేల పరిహారం ఇవ్వాలని మంచిర్యాల రెండో అదనపు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి నిరోషా బుధవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే 2021 డిసెంబరు 15న సైకిల్‌పై స్కూల్ నుంచి తిరిగి వస్తున్న అభిరామ్‌ను పాదం సాయికుమార్ అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అభిరామ్‌ను ఢీకొట్టాడు. కిందపడిన అభిరామ్‌కు తలలో గాయమై రక్తస్రావమైంది. సాయికుమార్ అభిరామ్‌ను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోయాడు. అనంతరం విషయం ఫోన్ ద్వారా తెలుసుకున్న తండ్రి ఆసుపత్రికి వెళ్లి చూడగా తలకు గాయమైంది. వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తీసుకువెళ్లాలని సూచించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అప్పటి ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. అసిస్టెంట్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్ రవీం దర్ సాక్షులను ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో జడ్జి తీర్పునిచ్చారు.

70 గ్రాముల గంజాయి పట్టివేత

భీమారం, జూలై 31: మండలంలోని అంకుశాపూర్‌లోని ఐటీడీఏ నర్సరీ వద్ద బుధవారం 70 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లుసీఐ మోహన్ తెలిపారు. భీమారం పోలీస్‌స్టేషన్‌లో బుధవా రం ఆయన మాట్లాడుతూ భీమారం ఎస్‌ఐ రాములు, సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అంకుశాపూర్‌లోని ఐటీడీఏ నర్సరీ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమా నాస్పదంగా కనిపించారని చెప్పారు. వారిని తనిఖీ చేయగా 70 గ్రాముల గంజాయి లభించిం దన్నారు. మండలంలోని అంకుశాపూర్‌కు చెందిన దుర్గం సమత్, దాంపూర్ గ్రామానికి చెందిన సిడం సాయికిరణ్, రెడ్డిపల్లికి చెందిన ఆలం మధుకర్ కొంతకాలంగా బల్లార్షా నుంచి గంజాయిని తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి 70 గ్రాముల గంజాయి ప్యాకెట్‌లు, రెండు సెల్‌ఫోన్‌లు,ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకు న్న ఎస్‌ఐ రాములు, కాని స్టేబుల్లు ముత్తయ్య, పున్నంచంద్, చంద్రమోహన్, మహేష్, సంతోష్, మాచర్లను సీఐ అభినందించారు.

సంక్షిప్తం..

మంచిర్యాల అర్బన్: మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని 5, 18వ వార్డుల్లో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్, ప్రొఫెసర్లు శ్రీకాంత్, సౌజన్య, కౌన్సిలర్లు సుధమల్ల హరికృష్ణ, హఫీజా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

- రాముని చెరువు వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాముని చెరువు కట్టపై గల రీడింగ్ రూమ్ ఆవరణలో వాకింగ్‌కు వచ్చిన వారికి 100 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సలహాదారు నీలి శ్రీనివాస్, సెక్రటరి పుప్పి రామ్‌రెడ్డి, జి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భీమారం: పోలంపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూ చించారు. ఆయన వెంట కార్యదర్శి కావ్య ఉన్నారు.

చెన్నూరు: పట్టణంలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా, కమిషనర్ గంగాధర్, ఇంటింటికి పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జగన్నాధుల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

- మండలంలోని సుద్దాల గ్రామ సమీపంలోని వాగు ఒడ్డు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ టాన్స్‌ఫార్మర్‌లోని రా గి తీగ మంగళవారం రాత్రి చోరీకి గురైంది. శెగ్యం మల్ల య్య, బైరి రామగౌడ్‌ల పంట పొలాలకు నీరందించేందుకు గాను బోరుబావికి విద్యుత్ కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి రాగి తీగను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.

దండేపల్లి: తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(జీసీసీ) ఛైర్మన్ కోట్నా క తిరుపతి బుధవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో అఖిల భారత ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ శివాజీరావు మోగే, ఏఐసీసీ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి, తదితరులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: కలెక్టర్ కార్యాలయం డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన మహ మ్మద్ వలీ దంపతులను కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, పర్యవేక్షకులు సంతోష్, మధుసూదన్, సతీష్‌కు మార్,రాఘవేంద్రరావు, అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

జన్నారం: పశువులను రోడ్లపై వదిలేస్తే చర్యలు తీసు కుంటామని ఈవో రాహుల్ అన్నారు. రోడ్లపై ఉన్న పశువులను అధికారులు బంజరు దొడ్డికి తరలించారు.

- మాజీ ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్‌రావు, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ సర్పంచు జక్కు భూమేష్, మాజీ ఎంపీటీసీ హరిణి మధుసూదన్‌రావులను గౌడ సంఘం నాయకులు సన్మానించారు.

జైపూర్: ఎన్టీపీపీ పర్సనల్ మేనేజర్‌గా పనిచేసి బుధ వారం పదవీ విరమణ పొందిన రామాశాస్త్రిని జీఎం శ్రీని వాసులు, ఓఅండ్‌ఎం జేఎస్‌సింగ్ సన్మానించారు. కార్యక్ర మంలో ప్రసాద్, సుధాకర్, రమణ, మదన్‌మోహన్, శ్రీని వాస్, ప్రభాకర్, మోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని దీపక్‌నగర్‌లో బుధ వారం ఆషాఢమాసం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనా లను నెత్తిన పెట్టుకుని ఆలయం వరకు తరలి వెళ్లి బోనాలు సమర్పిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నామిని ముత్తయ్య, రామయ్య, రమేశ్, కనకయ్య, సంపత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- రామగుండం సీపీ ఎం శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, జూలై 31: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ అన్నారు. కమిషనరేట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈచ్ వన్ ప్లాంట్ వన్ అనే నినాదంతో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మనం నాటే మొక్కలు వృక్షాలుగా మారి జీవరాశి మనుగడకు, వాతావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ రాజు, రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్, గోదావరిఖని, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు జి కృష్ణ, ఆర్ ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఏవో అశోక్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

- గంజాయిపై నిఘా పెట్టాలి

జైపూర్: గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై నిరంతరం నిఘా ఉంచాలని సీపీ శ్రీనివాస్ అన్నారు. జైపూర్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం రాత్రి డీసీపీ భాస్కర్‌తో కలిసి తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులు స్వీకరించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. డయల్ 100 ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించాలని సూచించారు. రాత్రి సమయంలో ఫింగర్ ప్రింట్ డివైజ్‌తో అనుమానితుల ఫింగర్‌ప్రింట్‌లు తప్పనిసరిగా సేకరించారు. పెట్రోకార్ వాహనంలో ఫస్ట్‌ఎయిడ్ కిట్, డ్రాగన్‌లైట్ , రోప్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాంపూర్ సీఐ మోహన్, జైపూర్ ఎస్‌ఐ రవి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సీపీ శ్రీనివాస్

మహాధర్నాకు తరలిరావాలి

మంచిర్యాల అర్బన్, జూలై 31 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్స్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒత్తిడిని నిరసిస్తూ, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ.5వేలతో పాటు కమీషన్ పెంపు కోసం మలిదశ ఉద్యమంలో భాగంగా ఆగస్టు 27వ తేదీన తలపెట్టిన మహాధర్నాకు తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల సత్తయ్య కోరారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మ సత్యనారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరుముల్ల పోశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుదమల్ల కృష్ణ, మంచిర్యాల మండల అధ్యక్షులు భూర్ల మహేందర్, అంకం తిరుపతి, 18 మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

మందమర్రిరూరల్, జూలై 31: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎండీ ఖాసీం అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

'కుట్రలు మానుకోవాలి '

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 31 : బెల్లంపల్లి పట్టణం లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఎత్తేవేసేకుట్రలను యాజమాన్యం మానుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి,మందమర్రి, సోమగూడెం,గోలేటి, తాండూర్ తదితర ప్రాంతాల కార్మికులు వైద్యం కోసం బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఆసుపత్రిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది లేరని, దీంతో కార్మికులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంద న్నారు. ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, సత్యం, జైపా ల్‌సింగ్, శ్రీహరి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

కాసిపేట, జూలై 31: గ్రామాల్లోని ప్రజలు అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వకూ డదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సూచించారు. మండలంలోని లంబా డితండా(కే) గ్రామంలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహిం చారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 35 ద్విచక్రవాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా గ్రామాల్లో కనిపిస్తే పోలీసు లకు సమాచారం అందించాల న్నారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు పనిచేస్తున్నారని చెప్పారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండా లని, సెల్‌ఫోన్‌లకు వచ్చే మెసెజ్ లింకులను ఓపెన్ చేయవద్దని చెప్పారు. ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించొద్దని తెలిపారు. భూకబ్జాలకు ఎవరైనా పాల్పడితే వారిపై రౌడీషీట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అత్యవస ర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్ర మంలో మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు, కాసిపేట ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్